"నీ ఒళ్లెక్కడా అలిసినట్లు లేదేమే, పిల్లా?" అంది అలివేణి. "అయ్యో! అలవకపోవడమేమిటక్కా? ఉదయం నుంచి, సాయంత్రం వరకూ చూస్తూనే ఉన్నావుగా! నా ఒళ్లెలా పులిసిపోతోందో?" అంది ప్రమద చాలా అమాయకంగా!

"చాల్లే, నీ తెలివితేటలూ నువ్వూనూ! కొత్తగా పెళ్లయినదానికి పగలు వళ్లలిస్తే ఏం లాభంవే పిచ్చిపిల్లా?" అంది అలివేణి నుదురు కొట్టుకుంటూ.

"మరి పగలు కాకుండా రాత్రెలా వళ్లలుస్తుందక్కా ఎవరికైనా? రాత్రే ఏపనైనా చేయాలన్నా అసలే కరెంట్ కూడా ఉండి చావడంలేదు కదా?" అంది ప్రమద ఇంతకుముందుకంటే అమాయకంగా.


"నీక్కాకపోతే కనీసం నీ మొగుడికైనా ఆ ధ్యాసుండి చావొద్దూ కర్మకాకపోతే!" అంది అలివేణి అదే గొంతుతో.

"మధ్యలో ఆయనేం చేశారక్కా?" అంది ప్రమద ఆశ్చర్యంగా అలివేణిని చూస్తూ.

"అబ్బ! ఎంతందంగా సిగ్గుపడుతున్నావే! అసలింతకూ నేనడిగిన విషయం చెప్పనేలేదు నువ్వు" అంది అలివేణి.


"ఏంటక్కా! నీ మాటలూ నువ్వూనూ! అవతల నాకు బోలెంత పనుంది కూడానూ!" అంది ప్రమద, నేల మీద జీరాడుతోన్న పవిటను తీసి పైకి వేసుకుంటూ.

"మా తల్లే! మీ ఆయన నీ వంటి మీద చేయి వేస్తే విదిల్చికొట్టి నాకు నిద్రొస్తోంది, పడుకోండి అని కూడా అంటున్నట్టే ఉన్నావు



# చెక్...

సీతాసత్య



అప్పుడు ప్రమద పెరట్లోని బావి వద్ద బట్టలు గుంజుతోంది.

ఆమె ఎదురుగా నూతి పళ్లెం మీద కూర్చుని ఆమెను నఖశిఖపర్యంతమూ పరీక్షిస్తూ క్లాసు తీసుకుంటోన్న అలివేణి మాటల్తో ఇహ లాభంలేదని భావించి ప్రమద రెక్క పట్టుకుని తన ఇంట్లోకి లాక్కెళ్లి తలుపులు బిగించింది.

బిత్తరపోయి చూస్తోన్న ప్రమద పవిటను విసురుగా లాగి నేల మీద పడేలా చేసింది. అనూహ్యమైన ఆ చర్యకు సిగ్గుతో ముడుచుకుపోతూ చేతులడ్డం పెట్టుకుంది ప్రమద.

"ఆడదాన్ని, నా ముందే ఇలా సిగ్గుపడుతున్నావంటే మీ ఆయన్ని వంటి మీద చేయైనా వేయనిస్తున్నావా అసలూ?" అంటూ చేతిని ముందుకు సాచింది అలివేణి.

అలివేణికి ఉన్నట్టుండి ఏంవైందో అర్థంకాక జారిన పవిటనో చేత్తో పట్టుకుంటూ ఛాతీకి అడ్డంగా మరో చేతి నుంచుకుని రెండడుగులు వెనక్కు వేసింది ప్రమద.

"భలేదానివిలే. నువ్వీ అంత దాపరికమైతే ఎలానే పిల్లా? పోనీ నన్ను చూడు." అంటూ ఒక్క విసురుతో తన పవిటను తీసి కిందికి వదిలేసి అంది అలివేణి "నన్ను పరీక్షగా చూసి, నీవైపోసారి చూసుకో. తేడా ఏవిటో నీకే తెలుస్తుంది."

మళ్లీ సిగ్గుపడింది ప్రమద. ఈసారి "ఛీ" అనే శబ్దం కూడా అప్రయత్నంగా ఆమె నోటి నుంచి వెలువడింది.

నువ్వు ప్రతి రోజూ. అవునా?" అంది అలివేణి అసలు విషయం తెలిసిపోయినదానిలా.

"నీకెలా తెలుసక్కా?" అంది ప్రమద ఆశ్చర్యంగా చూస్తూ.

"హయ్యో... పన్నెండేళ్ల నుండి మొగుడితో కాపురం చేస్తోన్నదాన్ని, ఆమాత్రం తెలుసుకోలేకపోతే ఇద్దరు పిల్లలకు తల్లినెలా అయ్యేననంటావ్?" అంది అలివేణి ప్రమద భుజం మీద చేయి వేసి.

ప్రమద బిత్తరపోయి చూస్తోండగా తిరిగి అంది అలివేణి. "పెళ్లయిన కొత్తల్లో మొగుణ్ని దూరంగా ఉంచేదాన్ని నిన్నే చూస్తున్నాను. అసలింతకూ మీ మధ్య ఏంవైనా..."

"ఉహూ... అదేవిటో ఆయన నా భుజం మీద చెయ్యి వేయగానే నాకెక్కడలేని సిగ్గూ ముంచుకొస్తుంది. ఒళ్లంతా అదోలా అయిపోతుంది.

"అయినా నా సంగతి పట్టించుకోకుండా నా మొహమంతా ఎంగిలి చేసేస్తారాయన. నేనెంత గింజుకున్నా వదలకుండా నన్ను గట్టిగా పట్టుకుని...." అంటూ భీతహరిణేక్షణలా బెదురు చూపులు చూసింది ప్రమద.

"నువ్విలాగనే సిగ్గు సిగ్గంటూ కూర్చో. మీ ఆయన ఈలోగా సిగ్గులేని పిల్లనోదాన్ని వెదుక్కుని దాంతోనే నీకు మంగళహారతి పాడించేస్తాడు" అంది అలివేణి చిరుకోపంతో.

"మరెలా అక్కా?" అంది ప్రమద దీనంగా మొహంపెట్టి.

"పిచ్చిపిల్లా, నీ మొగుడందరి మగాళ్లలానే ప్రవర్తిస్తున్నాడు. కానీ నువ్వే దూరంగా ఉంచుతూ అతడి సహనాన్ని పరీక్షిస్తున్నావు." అంది అలివేణి.

"హమ్మో.. బెట్టు చేయకుండా ఆయన్ని దగ్గరకు రానిస్తే ఎలా?" అంది ప్రమద అయోమయంగా చూస్తూ.




ఈసారి ఆశ్చర్యపోవడం అలివేణి వంతైంది. "ఏం, ఎందుకలా అనుకుంటున్నావు?"

"అదే... మొగుడు మీద చేయి వేస్తే పెళ్లాం దూరంగా జరిగిపోకపోతే ఆలుసైపోతామట కదా?' అంది ప్రమద. అదే అమాయకత్వం ఆమె కళ్లలో.

"ఎవరు చెప్పారు నీకీ విషయం?" అంది అలివేణి.


"మా **మేనత్త**!" అంది ప్రమద గర్వంగా.

అలివేణికొ్కోపమొచ్చింది. "మీ **మేనత్త**కు పెళ్లయిందా?" అంది.



"ఊ... ఎప్పుడో నేను పుట్టకముందైంది. పాపం తనకు **పెళ్లయిన**, మూణ్రోజులకే పాము కరిచి భర్త చనిపోయాట్ట. నా పెళ్లికి వారం రోజులముందే ఆవిడాపోయింది, నాకు బోల్డన్ని జాగ్రత్తలు చెప్పి." అంది ప్రమద, గతించిన **మేనత్త**, మీద మనస్ఫూర్తిగా జాలిపడుతూ.

దీర్ఘంగా నిట్టూర్చి అంది అలివేణి — "హమ్మయ్యా... పోనీలే పీడాపోయింది. మీ మేనత్త ఇంకా బ్రతికే ఉందేమోనని హడలి చచ్చాను. మీ మేనత్త మొగుడితో కాపురం చేయకుండానే అయిపోయింది. ఆవిడ సలహాలనిలానే మరికొంతకాలం **పాటించావంటే** నీ మొగుడు బ్రతికుండగానే నీకాగతి పడుతుంది. నీ సిగ్గు ఇంతటితో బొగ్గులై నువ్వూ అందరిలానే సవ్యంగా కాపురం చేయాలంటే అందుకొకే ఉపాయముంది."




"ఏవిటక్కా అది?" అంది ప్రమద ఆత్రుతగా.

"మీ బావగారు నాతో ఎలా ఉంటారంటావ్?"

"ఎలా అంటే..."

"అదే.. నన్ను ప్రేమగా చూసుకుంటారా, లేక..?"

"ప్రేమగానే చూసుకుంటారు." అంది ప్రమద అయోమయంగా చూస్తూ.

"హమ్మయ్య... పోనీలే ఆ విషయం తెల్సుకదా? ఇహమాటల్లో చెప్పడం అనవసరం. మిగిలిన విషయాలు నువ్వు ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవల్సిందే! అందుకే మా పడగ్గది తలుపులు తీసుంచుతాను. ఈవేళ రాత్రి మా ఇద్దర్నీ చూడు. నీకర్థమవుతుంది. నువ్వేం చేయాలో." అంది అలివేణి.

"హమ్మో, తప్పు కదూ?" అంది ప్రమద గుండెల మీద చేతులుంచుకుని.

"ఇహ ఏఁవీ మాట్లాడకు." అంది అలివేణి.

❋ ❋ ❋

"ఏవిటోనండీ ప్రమదను చూస్తుంటే జాలేస్తోంది." అంది అలివేణి.

"ఊఁ..." అన్నాడు భానుమూర్తి.

"ఏవిటి ఊఁ?" అని రెట్టించింది అలివేణి.

మళ్లీ "ఊఁ" అన్నాడు భానుమూర్తి.

అలివేణి కోపంగా ఏదో అనబోయింది.

ఆమెకా అవకాశం ఈయకుండా చేతినామె నోటికి అడ్డుగా ఉంచి, "ప్రమద గొడవ వాళ్లాయన చూసుకుంటాడుగానీ మన సంగతి చూడు ముందు." అన్నాడు భానుమూర్తి జాలిగా మొహం పెట్టి.

అప్పుడతడి చేయి అరచేతి నుంచి మోచేతి వరకూ ఆమె దేహానికి ఆనుకుని ఉంది. ఆ మాత్రప్పు స్పర్శకే దేహం అదోలా అయిందామెకు.

అతడి మెడ చుట్టూ చేతులు వేసి దగ్గరకు తీసుకుంటూ "ప్రమదంటే మీకెందుకంత నిర్లక్ష్యం?" అంది అలివేణి.

ఆశ్చర్యంగా ఆమె కళ్లలోకి చూశాడు భానుమూర్తి. ప్రమదంటే అలివేణి కెందుకంతటి ఆపేక్షో అర్థంకాలేదతడికి. ఆమెను ఇంకా దగ్గరకు లాక్కుంటూ అదే విషయాన్నడిగాడు.

## బాలీవుడ్ బాణీ



అందరికి అందుబాటులో

చిత్రాలు లేనప్పటికీ చాలా బిజీగా ఉన్నట్టు పోజులు కొట్టడం బాలీవుడ్‌లో చాలా మంది తారలకు అలవాటు. ఇలా ఎప్పుడు చూసినా బిజీ అని చెప్పేవారిలో రవీనా, జూహీ, మాధురీ, కజోల్ —ఇంకా చాలా మంది ఉన్నారు. అయితే చిత్రాల్లో బిజీగా ఉండి కూడా, ఎవరికైనా, ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండి పలకరించే తార సోనాలీ బెంద్రే. ఎప్పుడు వెళ్లినా చిరునవ్వుతో పలకరించడం ఆమెకు అలవాటు. సెక్స్ సింబల్‌గా ముద్ర పడినప్పటికీ, డ్రెస్సులలో విభిన్నంగా కనిపించే సోనాలిని చూసి మమతా కులకర్ణి లాంటి వారు కాస్త జాగ్రత్తగా ఉండాలి మరి!

మసూద్ అన్సారి

"నిజంగా మీకు తెలీకే అడుగుతున్నారా?" అంది అలివేణి భర్తకు మరికాస్త దగ్గరకు జరుగుతూ.

"నాకెలా తెలుస్తుందీ?" అన్నాడతడు ఆమె చెంప మీద ముద్దు పెట్టుకుంటూ.

"నోట్లో వేలుపెట్టినా కొరకలేరు పాపం. మీకేం తెలీదు!" అందామె అతడి బుగ్గను కొరుకుతూ.

"అబ్బా!" అని చిన్నగా అరిచి, "ఇప్పుడా పురాణఁవెందుగ్గానీ పద!" అన్నాడామెను రెండు చేతులతోనూ గట్టిగా పట్టుకుని మంచం వైపు నడిపిస్తూ.

"ఊహుఁ..." అంది అలివేణి గారాలు పోతూ.

ఉన్నట్టుండి చేతుల పట్టు సడలించాడతడు. పట్టు తప్పి వెనక్కి వాలిందామె. చురుగ్గా ఆమె నడుం చుట్టూ చేతులు వేసి పట్టుకుని ఆమెతోపాటు తనూ కిందకువాలాడు భానుమూర్తి.

"ఒక్క క్షణం ఆలస్యమైతే కిందపడిపోయేదాన్ని తెలుసా?" అంది అలివేణి బుంగమూతి పెడుతూ.

ఆమెకు కొంచెం దూరంగా జరిగి మోచేతిమీద పైకి లేచి ఆమెను పరీక్షగా చూశాడు భానుమూర్తి. భర్తనే పరీక్షగా చూస్తోన్న ఆలివేణి కళ్లు ప్రశాంతమైన సరస్సులో వికసించి నల్లకలువల్లా ఉన్నాయి.

వెల్లకిలా పడుకుని ఉన్న ఆమె, ఆ భంగిమలో అతడికంతులేని మోహాన్ని కలిగించింది. విశాలమైన ఆమె కళ్లు విప్పారి, కాంక్షగా చూస్తున్నాయతడిని.

పుష్కరకాలం నుంచీ ఆమె అందాల్ని రోజూ చూస్తున్నా, ఏ రోజుకారోజే కొత్తగా, ఆనందంగా ఉంటుందతడికి. చూసిన ప్రతిసారీ, ఆమె ప్రతి వంపులోనూ ఏవో కొత్త అందాలు గోచరిస్తూనే ఉంటాయతడికి.

మనసులో తీయ తీయని కోరికలు తొందర పెడుతోంటే తట్టుకోలేక ఆమె మీద చేయి వేశాడు భానుమూర్తి.





# వసంతగానమె హోయ్!

### ఉదయం

పొన్న పూవుల కత్తి పొసగవాడిమొనర్చి
కన్నె గేదగి బాకు మిన్నగా సవరించి
విరి తూపు పొదుగులో విరహంపు పాలూరి
ఉదయమ్ము వాసంత హృదయమై చెలరేగ
తెలిమంచు జోకలో వెలిమల్లె హసియించె
వెలిమల్లె పులకించ తపన తాండవమాడె
తపన తాండవమందు ధరణి గజ్జియకట్టె !

### మధ్యాహ్నం

చిరు చెమటలెగపోత చినుకు చిత్తడిలోన
ఉసురంచు పసలంచు పగడాలు పొలయించె
పగడాలు పొలయించ మందపవనము వీచె
మంద పవనములోన బృంద గీతులు తోచె
బృందగీతులలోన తుందిలతలవి మేచె
తుందిలతలవియేచె తుమురు చేతన పెంచి
తుమురు చేతనలోన తొగరుతనమెగబ్రాకె
తొగరుతనమంతలో తూర్పార సిగలూరె!

### సాయంత్రం!

గండుకోయిలలకు పండుగ కజ్జంబు మంకెన పూలతో పట్టుగొడుగు
విరవేణీ తతినేచు విస్ఫురజ్వాలిక తరుమహీధర కనద్ధాతు రక్తి
వనదేవి సూత్రితావరశోణవసనంబు కాముని పద్మరాగంపు మౌళి
సమయతాపస శిరస్థ్యమగు కెంజడగుంపు కొమ్మ ముద్దియరాల్చు
కుంకుమంబు
శ్వేతనీల ప్రధాన్విత భృంగపటల
గగన లక్ష్మికి సాంధ్య రాగంబనంగ
సొంపు తళుకెత్త చిగురాకు జొంపమపుడు
బరగె వనసీమ నరుణిమ భాసిలంగ!

### రాత్రి

వాసంతం యిద్దరిని ఒకటి చేసి ఏకాంతపు విరహాన్ని తొలగించింది
సంజెపొద్దు రంగుల్ని రంగరించి సాయంత్రపు వాకిట్లో ఒలికించింది
మురిపాల సగపాలు నురుగులారెను మోవిమోవిపైన తీపి గురుతులూరెను
సిగపూవుల నాజూకులు నలిగిపోయెను దోరకనుల దొంగ ఎరుపు దాగదాయెను
వలపుపాట పల్లవికి చరణమందదు చిరుచెమటల ముత్యాలకు తిలకమారదు
తడి ఆరిన నెరికురులను గంధమొదలదు పడిగా పూల పరువానికి పంతమాగదు
చల్లారని తొలి ఆశల సెగలకు సెలవాయెను
తెల్లారిన రేయిని గని పగలు తెల్లబోయెను!

సాంధ్యశ్రీ

---

అలివేణి "ఊహూ..." అంది మళ్లీ.

ఆ రెండో 'ఊహూ'కు అర్థమేమిటో అతడికి బాగా తెలుసు. మరుక్షణంలో ముప్పయ్ ఏళ్ల క్రితం అమ్మ పొత్తిళ్లలో ఉన్నప్పటి స్థితికి మారిపోయిందామె.

కర్టెన్ చాటు నుంచి చూస్తూన్న ప్రమద 'ఛీ' అని మనసులో అనుకుని సిగ్గుగా కళ్లు మూసుకుంది.

❁ ❁ ❁

ఎప్పుడూ తెల్లవారు ఝామునే లేచి ఇంటి పనులు మొదలుపెట్టే ప్రమద మర్నాడుదయం ఏడున్నరైనా నిద్రలేవలేదు.

ఎనిమిది గంటలకు అలివేణి స్నానాల గదిలోకి బకెట్‌తో నీళ్లు తీసుకువెళ్తూండగా నూతి పళ్లెం గట్టు మీద టూత్ బ్రష్ నోట్లో పెట్టుకుని కనిపించింది ప్రమద.

ఆమె జుట్టంతా రేగిపోయి ఉంది. బొట్టు నామరూపాలు లేకుండా చెరిగిపోయింది. వంటి మీది చీర అస్తవ్యస్తంగా తయారైంది.

దగ్గరగా వెళ్లి చూసిన అలివేణికి ప్రమద బుగ్గల మీదా, కంఠం దిగువునా పంటిగాట్లు, గోళ్లరక్కులూ కనిపించి నవ్వుకుంది. మొహమంతా పీక్కుపోయి నీరసంగా కనిపిస్తోందామె.

నిద్రలేమితో బరువుగా వాలిపోతోన్న కనురెప్పల్ని బలవంతంగా తెరిచి, "రాత్రి నీ విశ్వరూపం చూశాక నాకిక మనసాగలేదు. అలానే అమాంతం వెళ్లి, అచ్చం నువ్వు బావగారి మీద పడినట్టుగా, మీ మరిదిగారి మీద పడిపోయేసరికి...." అంటూ నిస్సిగ్గుగా చెప్తోన్న ప్రమదను చూసి ముసిముసిగా నవ్వింది అలివేణి.

ఇటీవల తరచూ తనవైపు వెకిలి చూపులు చూస్తోన్న ప్రమద మొగుడు ఇహముందు అటువంటి వేషాలు వేయడనే నమ్మకంతో, 'హమ్మయ్య! ఈ దెబ్బతో ప్రమద మొగుడి ఆటకట్టు!' అని మనసులో సంతోషంగా నిట్టూర్చి ప్రమద బుగ్గ గిల్లింది అలివేణి.

అలివేణి ఉపాయం ఫలించిందనేందుకు నిదర్శనంగా ప్రమద మొగుడికి అలివేణి వైపు చూసేందుకే సమయం దొరకలేదా తర్వాత. ●